సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 19 అక్టోబర్ 2024
పేజీలు 8

ధీటుగా గన్నవరం ఎయిర్ పోర్ట్‌ను

# తీర్చిదిద్దుతాం



## సుందరీకరణ పనులకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

గన్నవరం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ : విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు నుండి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు చేపట్టనున్న గ్రీనరీ సుందరీకరణ పనులకు అలాగే ఎయిర్ పోర్ట్ ఎదురుగా ఉన్న మిగతా 2లో...

కూటమి ప్రభుత్వంలో..

# ప్రజలకు ఊరట



విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు భారీ ఊరట కల్పించింది. పెరిగిన ధరల నుంచి ప్రజలను కాపాడేందుకు 2



- సబ్సిడీ వంట నూనెకు ఆదరణ పెరుగుతుంది
- సబ్సిడీ సరుకులను అందించేందుకు సహకరించండి
- వంట నూనె దిగుమతిదారుల సమావేశంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అవాంచనీయ సంఘటనలు

# తావివొద్దు

- అమరావతి డ్రోన్ సమ్మిట్ -2024

కార్యక్రమ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలనలో సీపీ

2 లో



సీఎం సంపూర్ణ సహకారంతో..

# డిప్యూటీ సీఎం మహత్తర అభివృద్ధి చేపట్టారు

పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి





కోడూరు మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన మహత్తర కార్యక్రమానికి సీఎం చంద్రబాబు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం కోడూరు మండలంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. లింగారెడ్డిపాలెం గ్రామంలో రూ.52లక్షల 90 వేలతో ఎనిమిది సీసీ రోడ్లు, హరిపురం గ్రామంలో రూ.61లక్షల 40 వేలతో పదకొండు సీసీ రోడ్లు, కోడూరు గ్రామంలో 2

పరిశ్రమల ఏర్పాటుకు

# కృష్ణాజిల్లా అనుకూలం

- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి
- కృష్ణాజిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




మచిలీపట్నం మేజర్ న్యూస్ : పారిశ్రామిక వేత్తలకు కృష్ణాజిల్లా అనుకూలమైన ప్రాంతమని, పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## అవాంచనీయ సంఘటనలు తావివొద్దు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఈ నెల 22,23 తేదీలలో విజయవాడ పున్నమి ఘాట్, బబ్బురి గ్రౌండ్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమరావతి డ్రోన్ సమ్మిట్ -2024 కార్యక్రమం నిర్వహించుచున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం కృష్ణమ్మ ఒడ్డున డ్రోన్‌షోతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇతర అధికారులతో కలిసి పున్నమిఘాట్, బబ్బురి గ్రౌండ్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించి డెలిగేట్స్, వి.వి.ఐ.పి.లు, సామాన్య ప్రజలు కార్యక్రమాన్ని వీక్షించే క్రమంలో వీఐపీ గ్యాలరీ, పబ్లిక్ గ్యాలరీ.. ఇలా వివిధ గ్యాలరీల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేయు భద్రతా ఏర్పాట్లను, వారి వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయము చేసుకుంటూ పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. కృష్ణమూర్తి నాయుడు, ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు , పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సీఎం సంపూర్ణ సహకారంతో..

## డిప్యూటీ సీఎం మహత్తర అభివృద్ధి చేపట్టారు

రూ.55లక్షలతో ఆరు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని, స్థానిక సంస్థలకు నిధులు, విధులు, గౌరవం ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు సమకూర్చడంతో పాటు కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా వారే ఖర్చు పెట్టుకుని అభివృద్ధి పనులు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం పురస్కరించుకొని కోడూరు మండలంలో రూ.నాలుగు కోట్ల 47 లక్షల పదివేలతో 68 సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని రైతాంగానికి మేలు చేసేందుకు తాను గెలిచిన వెంటనే రూ.అయిదు కోట్లు మంజూరు చేయించి డ్రైనేజీలు, పంట కాలువల్లో తూటికాడ, గుర్రపు డెక్క తొలగించినట్లు తెలిపారు. తాజాగా రత్నకోడు మేజర్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు రూ.73 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, యువత ఉపాధికి కీలకమైన గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రం మంజూరు ద్వారా దాదాపు రూ.20 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్ల వరకు అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అప్పుల్లో మునిగిపోయిన రాష్ట్రాన్ని ఎలా బాగు చేసుకోవాలో అర్థం కాని స్థితిలో పరిపాలన చేపట్టిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పల్లెల్లో పండుగ వాతావరణం తెచ్చారన్నారు. నియోజకవర్గంలో దాదాపు రూ.30 కోట్లతో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, శీలం అశ్విన్ కుమార్, జనసేన పార్టీ అవనిగడ్డ, కోడూరు మండలాల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, మర్రె గంగయ్య, టీడీపీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, డీఈఈ పగడాల సురేష్ బాబు, సర్పంచులు యర్రంశెట్టి కనకదుర్గ, వెర్రి పావని, కనగాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు తిమ్మన వెంకట నాంచారయ్య, దాసరి వెంకటేశ్వరరావు, సనకా శైలజ, మాజీ సర్పంచ్ కడవకొల్లు నాంచారయ్య, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, ఎంపీడీఓ సుధాప్రవీణ్, ఉపాధి ఏపీఓ రవికుమార్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, నాయకులు యర్రంశెట్టి దామోదర్, పూతబోయిన కరుణకుమార్, తోట సోమశేఖర్, ఉల్లి శేషగిరిరావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, పూతబోయిన శ్రీనివాసరావు, గుడివాక శివరావు, గుడిసేవ సూర్యనారాయణ, జరుగు ఆదినారాయణ, ముళ్ళపూడి మహేష్, జరుగు లక్ష్మణ, పూతబోయిన లక్ష్మణరావు, దాసరి పవన్ కళ్యాణ్, పూషడపు భానుమూర్తి, తాతా పోతురాజు, కోట సుబ్బారావు, దాసరి వెంకట కృష్ణారావు, కాగిత రామారావు, చిట్టిప్రోలు మనేష్, యలవర్తి వినోద్, దామెర్ల నారాయణ, బడే భావన్నారాయణ, సిద్ధినేని అశోక్ నాయుడు, చిట్టిప్రోలు ఉత్తేజ్, ఆరేపల్లి లక్ష్మీనారాయణ, బొలిశెట్టి విఠల్ రావు పాల్గొన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు.

# ధీటుగా గన్నవరం ఎయిర్ పోర్ట్‌ను తీర్చిదిద్దుతాం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల వద్ద సుందరికరణ అభివృద్ధి పనులకు శుక్రవారం గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు శంకుస్థాపన చేశారు. పనుల ప్రారంభించడానికి సహకరించిన ఆంధ్ర ప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ అధికారులను ఆయన శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎంతోమంది విదేశీయులు పారిశ్రామికవేత్తలు ప్రముఖులు వస్తుంటారని అటువంటివారు ప్రయాణించే రోడ్డు మార్గంలో గ్రీనరీ సరిగా లేని పరిస్థితి నెలకొందని అన్నారు. అలానే గన్నవరం విజయవాడ మార్గంలో ఫుట్ పాత్ రైలింగ్ లు పాడైపోయిన పరిస్థితి ఉందని చెప్పారు. ప్రముఖులు ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎటువంటి ప్రమాణాలు ఉండాలన్న విషయంలో అధికారులను సమన్వయం చేయడానికి ఎక్కువ సమయం పట్టిందని అన్నారు. కేసరపల్లి నుండి గన్నవరం ఎయిర్ పోర్ట్ వరకు 15 వేల చదరపు అడుగులలో గ్రీనరీ బ్యూటిఫికేషన్ పనులను ప్రారంభిస్తున్నామని 15 రోజుల్లో ఈ పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గన్నవరం ఎయిర్ పోర్ట్ నుండి చిన్న అవుటపల్లి వరకు గ్రీనరీ బ్యూటిఫికేషన్ పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. బెంగళూరు చెన్నై ఎయిర్ పోర్ట్ ల వద్ద ఉన్న బ్యూటిఫికేషన్ కు దీటుగా గన్నవరం ఎయిర్ పోర్ట్ ను తీర్చిదిద్దుతామని చెప్పారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో ఎకరం 16.5 లక్షలకే పారిశ్రామికవేత్తలకు భూములను కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మల్లవల్లిలో 426 పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయించారని 18 మాసాల్లో పనులు ప్రారంభించకపోతే భూములు వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 15,000 మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి తీరుతామని స్పష్టం చేశారు. గన్నవరం ఎయిర్ పోర్ట్ ఎదురుగా ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో పది ఎకరాల్లో కన్వెన్షన్ సెంటర్ ను, 2.5 ఎకరాల్లో ప్రభుత్వ గెస్ట్ హౌస్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరినట్లు వెల్లడించారు. ట్రిపుల్ ఐటీ ను గన్నవరం తీసుకువచ్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గాన్ని బెస్ట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, గుజ్జర్లపూడి బాబురావు, జాస్తి వెంకటేశ్వరరావు, గూడవల్లి నరసింహారావు, దొంతు చిన్నా, తెలుగు మహిళా నేతలు మల్ఫురి సాయి కళ్యాణి, మెడేపల్లి రమ, ఆంధ్ర ప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేష్ కార్పోరేషన్ ఎండి రాజశేఖర్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేష్ కార్పోరేషన్ జీఎం దయాకర్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేష్ కార్పోరేషన్ పిన్సిపల్ ల్యాండ్ స్కేప్ అర్కిటెక్ సత్యనారాయణ, ఎన్.హెచ్.ఏ.ఐ పిడి విజయవాడ శ్రీధర్ రెడ్డి, వెటర్నరి కళాశాల ప్రిన్సిపాల్ పివిఎస్ కిషోర్, డిపిఓ అరుణ, ఎమ్మార్వో శివయ్య, గన్నవరం సీఐ శివ ప్రసాద్ ఇతర అధికారులు, కూటమి నేతలు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఊరట



(మొదటిపేజీ తరువాయి)

తక్కువ ధరకే వంట నూనెను అందించాలని నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా పామాయిల్ లీటరు రూ.110లు సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124లు ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. సివిల్ సప్లయ్స్ భవనంలో శుక్రవారం వంటనూనె దిగుమతిదారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశం జరిగింది. ప్రజల నుంచి సబ్సిడీ వంట నూనె కు ఆదరణ పెరుగుతుందన్నారు. దీంతో సప్లైకి దిగుమతి దారులు నుంచి ఇబ్బందులు లేకుండా సప్లై పెంచడం కోసం ఈ సమావేశం అన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచిన నేపథ్యంలో వంట నూనెల ధరలు పెరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు ఇబ్బందులు తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. వంట నూనెల దిగుమతి దారులు సప్లై పెంచాలని, సరైన సమయంలో సప్లై అందించాలని కోరారు.

**కందిపప్పు సరఫరాదారులను నిలదీసిన మంత్రి**

సివిల్ సప్లయ్స్ భవనంలో కందిపప్పు సరఫరాదారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. మార్కెట్ ధరలకు కందిపప్పు కొనుగోలు చేసి సబ్సిడీ ధరలపై పేదప్రజలకు కందిపప్పు సరఫరా చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి సరఫరా దారులు సహకరించక పోవడాన్ని మంత్రి నాదెండ్ల అసహనం వ్యక్తం చేశారు. టెండర్ లో పేర్కొన్న విధంగా పూర్తి స్థాయిలో కందిపప్పు సరఫరా చేయాలని, అదే విధంగా నాణ్యమైన కందిపప్పు సరఫరా చేయక పోతే చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజల కోసం కూటమి ప్రభుత్వం నష్టాన్ని భరిస్తూ సబ్సిడీ పై కందిపప్పు అందించాలనే ఆశయంతో పనిచేస్తుందని అందుకు అందరూ సహకరించాలన్నారు. కందిపప్పు సరఫరా చేయడానికి ఇబ్బందులు ఉంటే తెలపాలన్నారు. కందిపప్పు సరఫరా విషయంలో జరిగిన జాప్యంపై సరఫరా దారులు చెప్పిన అంశాలను త్రోసిపుచ్చారు. సమావేశంలో సివిల్ సప్లయ్ కమీషనర్ వీరపాండ్యన్, సివిల్ సప్లయ్ ఎండీ మనజీర్ జిలాని ఉన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు కృష్ణాజిల్లా అనుకూలం

(మొదటిపేజీ తరువాయి)



సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పియంఈపిజిపి), పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం నూతన పాలసీపై రాష్ట్ర మంత్రివర్గం ఇటీవల చర్చించిందని, త్వరలో అందుకు సంబంధించిన నిర్ణయం రాబోతుందని, ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కృష్ణాజిల్లాకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.జిల్లాలో పారిశ్రామిక వాడలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, సింగిల్ విండో పద్ధతిపై పరిశ్రమల ఏర్పాటు, రాయితీలు కల్పించాలని అధికారులకు సూచించారు.జిల్లాలో గత ఐదు సంవత్సరాలలో మంజూరు చేసిన ఆయా యూనిట్ల స్థితిగతులను పరిశీలించాలని, అవి కొనసాగుతున్నాయా లేదా, రుణ చెల్లింపులు చేశారా లేదా అన్న విషయాలపై నివేదిక సమర్పించాలని జిల్లా పరిశ్రమల మేనేజర్ కు సూచించారు.ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారి మొదటి దశలోని దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారుల ఎంపికకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు రెండు మూడు రోజుల్లో చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద అర్హులైన కమ్మరి, మంగలి, దర్జీ, రోల్డ్ గోల్డ్, పూలదండల తయారీ వంటి రంగాలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను కలెక్టర్ అందజేశారు. మంజూరు చేసిన రుణాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఎల్ డి ఎం జయవర్ధన్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, డీపీఓ జె అరుణ, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# విద్య, ఎంటర్ ప్రెన్యూర్స్ చాలా ముఖ్యం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే విద్య, ఎంటర్ ప్రెన్యూర్స్ చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ఐడీబీఐ) జిల్లా పరిశ్రమల శాఖ సహకారంతో ఎం ఎస్ ఎం ఈ క్లస్టర్ ఔట్రీచ్ ప్రోగ్రాం శుక్రవారం బందరు మండలం పోతేపల్లిలో ఇమిటేషన్ జ్యువెలరీ పార్క్ లో నిర్వహించారు. ఇమిటేషన్ జ్యువెలరీ క్లస్టర్ ఎంటర్ప్రెన్యూర్స్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంటర్ప్రెన్యూర్స్ తలుచుకుంటే ఒక దేశం తలరాత మార్చగలరని, టెక్నాలజీ అప్ గ్రేడ్ కాకుండా ఏ పరిశ్రమ మనుగడ సాగించలేదని అన్నారు. మచిలీపట్నం ఇమిటేషన్ జ్యుయలరీ ప్రత్యేకమైనదని, దీన్ని మరో స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎంటర్ప్రెన్యూస్ ఒక్కొక్కరుగా కంటే క్లస్టర్ గా ఏర్పాటై, కామన్ ఫెసిలిటీ సెంటర్ పెట్టినప్పుడు టెక్నాలజీని సంయుక్తంగా వినియోగించుకుని అభివృద్ధి చెందుతారని అన్నారు. పెడన కలంకారి, రైస్ మిల్లర్స్ క్లస్టర్ గా ఏర్పాటు కావాలని కలెక్టర్ సూచిస్తూ, ఇమిటేషన్ జ్యువెలరీ క్లస్టర్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సిడ్బి జనరల్ మేనేజర్ వి. చంద్రమౌళి మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు, మన దేశం జిడిపిలో 30 శాతం ఎం ఎస్ ఎం ఈ ద్వారానే లభిస్తోందన్నారు. మచిలీపట్నంలో త్వరలో సిడ్బి బ్రాంచ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మచిలీపట్నం ఇమిటేషన్ జ్యువెలరీ పార్క్ ప్రెసిడెంట్ పి.వి.సుబ్బారావు మాట్లాడుతూ ఇమిటేషన్ జ్యువెలరీ క్లస్టర్ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ కృషి చేస్తున్నారని, త్వరలో ఎస్ఐడీబీఐ బ్రాంచ్ ఇక్కడ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇమిటేషన్ జ్యువెలరీ కామన్ ఫెసిలిటీ సెంటర్లో స్కిల్ హబ్ సందర్శించి, శిక్షణ పొందుతున్న వారితో కలెక్టర్ మాట్లాడి, శిక్షణ ఎలా పొందుతున్నారు, ఈ శిక్షణ వారికి ఏ విధంగా ఉపయోగపడుతుందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్. వెంకట్రావు, ఇమిటేషన్ జ్యువెలరీ ఎస్ పి వి క్లస్టర్ డైరెక్టర్ ప్రసాద్ రావు, రైస్ మిల్లర్స్, పెడన కలంకారి ఎంటర్ప్రెన్యూర్స్ పాల్గొన్నారు.

## నందిగామ నుండి ఇంద్రకీలాద్రికు పాదయాత్ర




**నందిగామ, అక్టోబర్ 18, మేజర్ న్యూస్:** పట్టణంలోని పట్టణ టిడిపి. పార్టీ ఆఫీస్ నుండి విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయం వరకు పాదయాత్ర గా టిడిపి నాయకులు రాటకొండ వెంకట రమణ, చిరుమామిళ్ల నానాజి తరలి వెళ్లారు. చంద్రబాబు, తంగిరాల సౌమ్య, కేశినేని చిన్ని ఎన్నికల్లో గెలిస్తే పాదయాత్రగా కనకదుర్గమ్మ గట్టు దగ్గరికి వస్తామని మొక్కు కొని మొక్కు తీర్చుకునేందుకు ఈ రోజు శుక్రవారం పాదయాత్ర గా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షులు. ఏచూరి రాము, టిడిపి నాయకులు మండవ శ్రీను, శ్రీనివాస చారి, కిషోర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు లక్ష్య స్కూల్ విద్యార్థులు ఎంపిక

**చదువుతోపాటు ఆటలో రాణిస్తున్న లక్ష్య స్కూల్ విద్యార్థులు**



**కోడూరు, మేజర్ న్యూస్ :** గురువారం విజయవాడ పడమటలో గల జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన అండర్ 14 బాలుర వాలీబాల్ విభాగంలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి వెళ్ళుటకు ఎంపిక జరిగాయి. వీటిని ఎస్జిఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) వారు ఈ వాలీబాల్ సెలక్షన్ను నిర్వహించారు. ఈ వాలీబాల్ సెలక్షన్స్ లో లక్ష్య స్కూల్ విద్యార్థులైన పి అయ్యప్ప, పి దానియేల్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక చేయబడ్డారు. నవంబర్ నెలలో 9వ తారీకు నుంచి 12 వ తారీకు వరకు జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో వీరి ఇరువురు విజయనగరం జిల్లా భోగాపురం లో పాల్గొంటారు. ఇంత చక్కటి ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను లక్ష్య స్కూల్ కరస్పాండెంట్ విస్సంశెట్టి శివ నాగరాజు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శొంఠి గంగాధరరావు, ఉపాధ్యాయుల బృందం సెలెక్ట్ అయిన విద్యార్థుల్ని అభినందించారు.



## మునగాకు ఆరోగ్యానికి ఎంతో మేలు

**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** మునగాకు పోషకాలు గని అని బాలింతలు, గర్భిణీలు ప్రతిరోజు ఆహారంలో తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని బంటుమిల్లి అంగన్ వాడి ప్రాజెక్ట్ సిడిపిఓ. సముద్రవేణి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో పాత హరిజనవాడ అంగన్వాడి కేంద్రంలో మునగాకు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మునగాకు ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాల గురించి బాలింత,గర్భిణులకు అవగాహన కల్పించారు. మునగాకు ప్రతిరోజు ఆహారంలో తీసుకుంటే రక్తహీనత తగ్గుతుందని ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు. మునగాకు తీసుకోవడం వల్ల శరీరానికి ఎక్కువగా ఐరన్, క్యాల్షియం అందుతుందని అన్నారు. మునగాకుతో పాటు ఆకుకూరలను ప్రతి ఒక్కరు తమ పెరట్లో పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి, అంగన్వాడి కార్యకర్త ఆర్. వెంకటరమణ బాలింతలుగర్భిణీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మనకోసం మనం ట్రస్ట్కు రూ. 5 లక్షల విరాళం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనకు, అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్న మన కోసం మనం ట్రాస్టకు చల్లపల్లి ప్రముఖులు నాదేళ్ల పూర్ణ చంద్రరావు కుమారుడు నాదేళ్ల సురేష్ యూ ఎస్ ఏ లో ఈ నెల 2 వ తేదీన 100 కిలో మీటర్లు కోచ్ బిల్ ఓదెండాలల్ ఆధ్వర్యంలో పరుగుపెట్టి సేకరించిన రూ. 5 లక్షల చెక్కును తల్లిదండ్రులు నాదేళ్ల పూర్ణ చంద్రరావు, కుసుమ కుమారి చేతుల మీదుగా చెక్కును స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్, పద్మావతి దంపతులకు అందజేశారు. చల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వరద రామారావు 4 వ వర్ధంతి సందర్భంగా కుమారుడు వరద హరగోపాల్ రూ. 10 వేలు స్వచ్ఛ చల్లపల్లి అభివృద్ధికోసం విరాళాన్ని డి ఆర్ కే ప్రసాద్ కు అందించారు.



## 30 మిలియన్ పిల్లలను చేరుతున్న డెట్టాల్ బనేగా స్వాస్త్ ఇండియా

**విజయవాడ మేజర్ న్యూస్ :** రెకిట్స్ ఫ్లాగ్ షిప్ కాంపైన్, డెట్టాల్ బనేగా స్వాస్త్ ఇండియా (బిఎస్ఐ) అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ దినోత్సవం 2024ను సంబరంలో భాగంగా, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం చేతులు కడుక్కోవడం యొక్క ప్రాధాన్యతపై దేశ వ్యాప్తంగా 30 మిలియన్ పిల్లలకు అవగాహన కల్పిస్తోంది 'క్లీన్ హ్యాండ్స్ ఫర్ ఆల్: అడ్వాన్సింగ్ హెల్త్ ఈక్విటీ త్రూ హైజీన్' ఇతివృత్తంగా, ఈ కార్యక్రమం అన్ని స్థాయిలకు చెందిన పిల్లలకు ప్రధానమైన పరిశుభ్రత గురించి అవగాహన ఉండాలని, ఎవరూ ఈ విషయంలో వెనకబడకూడదని నిర్ధారించడంలో డెట్టాల్ బిఎస్ఐ యొక్క నిబద్ధతను తెలియచేస్తోంది. అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ దినోత్సవం 2024 సందర్భంగా, బిఎస్ఐ కింద డెట్టాల్ స్కూల్ హైజీన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం 100కు పైగా భాగస్వాముల మద్దతుతో 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలలో 30 మిలియన్ పిల్లలను నిమగ్నం చేసింది.

## ఫీల్ గుడ్ విత్ ఫియామా' మెంటల్ వెల్బీయింగ్ సర్వే 2024

**విజయవాడ మేజర్ న్యూస్ :** మానసిక ఆరోగ్య సంభాషణలుకు సంబంధిం చిన చర్చలు జరుగుతున్న ఈ సమయంలో, 'ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్బీయింగ్ సర్వే 2024' పేరిట ఐటీసీ భారతదేశంలో మానసిక ఆరోగ్యంపై అవగాహనలు, వాస్తవాలను అన్వేషించడాన్ని నాల్గవ ఏడాది కూడా కొనసాగించింది. నీల్సెన్ఐక్యూ సహకారంతో నిర్వహించిన ఈ సమీక్ష భారతదేశంలో మానసిక క్షేమం కోసం అవగాహన, వైఖరి, ప్రవర్తనల ల్యాండ్స్కేప్ను ఆవిష్కరిస్తుంది. వృత్తిపరమైన మద్దతును పొందడంలో నిరంతర అడ్డంకులను సూచిస్తూ మానసిక క్షేమం అవసరాన్ని గుర్తించడంలో ఇది ప్రగతిశీలతను ప్రతిబింబిస్తుంది.

## దేవాలయాల పరిరక్షణకు హిందువులంతా ఐక్యంగా ఉండాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దేవాలయాల పరిరక్షణకు హిందువులంతా ఐక్యంగా కలసి ముందుకు సాగాలని పలువురు హిందూ ప్రముఖులు పిలుపునిచ్చారు స్థానిక గాలిగోపురం దేవస్థానం ప్రాంగణంలోని గీతా మందిరంలో శుక్రవారం హిందూ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిధులుగా వీ.హెచ్.పీ న్యూఢిల్లీ కేంద్రియ సమరసత కార్యదర్శి దేవ్ భాయ్ రావత్, తుర్పు విభాగము ప్రాంత ఉపాధ్యక్షులు పల్నాటి వెంకటస్వామి నాయుడు, వీ.హెచ్.పీ జిల్లా అధ్యక్షులు బూరగడ్డ శ్రీనాథ్, హిందూ ప్రముఖ్ మొవ్వ రఘుశేఖర్ ప్రసాద్ విచ్చేసి ప్రసంగించారు. దేవాలయాలు పరిరక్షించుకోవాలని, హిందువులు ఐక్యతగా ఉండాలని. మత మార్పిడిలు నిరోధించాలని కోరారు. కార్యక్రమంలో విశ్వ హిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు లింగం బసవ శంకరరావు, అవనిగడ్డ ప్రఖండ కమ్మిలి సుబ్రహ్మణ్యం, మత్స్యకార నాయకులు లంకే యుగంధర్, ఆర్ఎస్ఎస్ నాయకులు కోలా శ్రీమన్నారాయణ, మండలి వెంకటేశ్వరరావు, మానేపల్లి విజయ్ కుమార్, కొట్టె విజయ్, భోగాది రమణ, విశ్వ హిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్, సమరసత, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈనెల 21 వరకు ఉచిత డీఎస్సీ శిక్షణకు దరఖాస్తు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ, అమరావతి వారి ఉత్తర్వుల మేరకు, రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి అభ్యర్థులు ఉచిత డి.ఎస్.సి శిక్షణ పొందుటకు గాను అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా http://jnanabhumi.ap.gov.in (జ్ఞానభూమి వెబ్ సైట్)లో దరఖాస్తు నమోదు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 వరకు అవకాశము కల్పించినట్లు ఏఎస్ డబ్ల్యు ఓ బి మోహనరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు సిక్స్ స్టెప్ వెరిఫికేషన్ కూడా జరుగుతుందని, ఈ నెల 27న నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షలలో మెరిట్ అభ్యర్థులను అర్హత ప్రకారం ఉచిత డి.ఎస్.సి. శిక్షణకు ఎంపిక చేయుట జరుగును, అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు గాను కావలసిన విద్యార్హతలు, ఇతర సమాచారము కొరకు http://jnanabhumi.ap.gov.in లో చూడవలసినదిగా తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయమును సద్వినియోగం చేసుకొనవలసినదిగా కోరారు.




## ట్రూ అప్ చార్జీలతో ప్రజలపై భారాలను తగ్గించాలి

**నందిగామ, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** పట్టణంలోని :గాంధీ సెంటర్లో కరెంట్ చార్జీలు తగ్గించాలని శుక్రవారం సిపిఎం పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద బలహీన వర్గాలపై అదనపు 8114 కోట్లు భారాలు మోపుతా ఉంది ట్రూ వాప్,సర్దుబాటు చార్జీలని ప్రజలపై అనేక రకాల భారాలు పడతా ఉంది అలాగే నిత్యవసర సరుకులు ఆకాశం అంటుంది ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు అనేక పేరుతో ప్రజలపై అధిక భారాలు పడతా ఉంది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు నిత్యవసర సరుకుల ధరలు పేద ప్రజలపై మోపుతా ఉంది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం భారాలని తగ్గించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం,కర్రీ వెంకటేశ్వరరావు,గోపి నాయక్, లాజర్,ఏవి నారాయణ, నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలకు మునగాకుపై అవగాహన



**నందిగామ, అక్టోబర్ 18, మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లోని మండలంలోని లింగాలపాడు చందాపురం అంబారుపేట కంచల చెరువు కొమ్ముపాలెం పలు గ్రామాలలో సిడిపిఓ భాగ్య రేణుక ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయా గ్రామాల అంగన్వాడీ కేంద్రాలలో మునగ, కరివేపాకు మొక్కలు ప్రతి ఒక్కరు పెరటిలో నాటాలని, గర్భిణీలు బాలింతలు తల్లుల ఆరోగ్యానికి మునగాకు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మహిళలకు రక్తహీనత లేకుండా ఉండేందుకు ములగాకు పౌడర్ ప్రతిరోజు ఆహారంలో తీసుకోవడం ఎంతో మేలు చేస్తుందని అసిస్టెంట్ సిడిపిఓ కృష్ణ కుమారి, సూపర్వైజర్ వెంకట్ రావమ్మ గర్భిణీలు బాలింతలు తల్లిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు ఆయాలు ఆరోగ్య కార్యకర్తలుమహిళలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సర్టిఫికెట్లు అందజేసిన సీఐ నాయుడు



**నందిగామ, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** ఆటోలో ప్రయాణిస్తూ పలు సర్టి ఫికెట్లను మర్చిపోయి వెళ్లిన మహిళకు సమాచారం అందజేసి శుక్రవారం నందిగామ పోలీస్ స్టేషన్లో సీఐ వైవి లక్ష్మి నాయుడు అందజేశారు. సీఐ తెలిపిన సమాచారం మేరకు కంచికచర్ల గ్రామానికి చెందిన శీలం సంధ్య రాణి ఆటోలో నందిగామ వచ్చింది, సంధ్యారాణికి సంబంధించిన పలు సర్టిఫికెట్లు ఆటోలో మర్చిపోయి వెళ్ళిపోయింది. సర్టిఫికెట్లు మర్చిపోవడంతో ఆటో డ్రైవ ర్ శెట్టిపోగు మురళి నందిగామ పోలీసు స్టేషన్లో తెలిపారు. సంధ్యారాణి వివరాలతో ఆమెను పిలిపించి సీఐ వైవిఎల్ నాయుడు అందజేశారు. తన నిజాయితీని చాటుకున్నఆటో డ్రైవర్ మురళిని సర్టిఫికెట్లు సీఐ అందజేశారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిక



**జగ్గయ్యపేట,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** పట్టణంలో, తొర్రగుంటపాలెం, గాయత్రీ నగర్‌కు చెందిన ఎల్.ఎన్ సుబ్బారావు (రిటైర్డ్ స్టీల్ ప్లాంట్ ఎంప్లాయ్) వైయస్సార్ పార్టీని వీడి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్నబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి చిన్నబాబు పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి పింగళి వెంకయ్య పేరు పెట్టడం ఎంతో హర్షనీయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా స్థాపించిన మెడికల్ కాలేజీకి జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య పేరు పెట్టడం హర్షించదగిన విషయమని, చిలకలపూడి పోలీస్ స్టేషన్ వద్ద గల స్వర్గీయ పింగళి వెంకయ్య కాంస్య విగ్రహానికి పలువురు నేతాజీ మిత్రమండలి సభ్యులు పూలమాలలు వేసి స్వర్గీయ పింగళి వెంకయ్యకు ఘనమైన నివాళులు అర్పించి, ఆ మహనీయుని సేవలను స్మరించుకుని, కృష్ణాజిల్లా వాసుల చిరకాల వాంఛను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, పురందేశ్వరి, ఎంపీ వల్లభనేని బాలసౌరి, మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లాలోని ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులకు, నాయకులకు కృష్ణా జిల్లా ప్రజలందరి తరపున నేతాజీ మిత్రమండలి సభ్యులు శుక్రవారం వారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతాజీ మిత్రమండలి సభ్యులు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, పి. వి. ఫణి కుమార్, పంతం వెంకట గజేంద్రరావు, కూనప రెడ్డి బ్రహ్మయ్య, సూరిశెట్టి హరికృష్ణ, విన్నకోట సుబ్బారావు, వేమూరి రామకృష్ణారావు, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, మంచాల రాంబాబు కూనపురెడ్డి సుబ్బారావు, ఎం.సుబ్రమణ్యం, మాటూరి రామకృష్ణ, కే శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన మహనీయుల సేవలను గుర్తించి భావితరాలకు ఆదర్శంగా ఉండేలా మచిలీపట్నంలో ప్రతిష్టాత్మకంగా కూటమి ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీకి జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు పెట్టడం హర్షనీయం అన్నారు. అలాగే మచిలీపట్నంలో ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా గత వైసిపి పాలనలో నిర్లక్ష్యం చేయబడిన ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణాన్ని ఎంపీ వల్లభనేని బాలసౌరి, మంత్రి కొల్లు రవీంద్ర చొరవ తీసుకుని ప్రజలకు ఉపయోగపడేలా త్వరలోనే పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించాలని ప్రజల తరఫున కోరుతున్నాము అన్నారు. గత వైసిపి పాలకులు పూర్తిగా మహనీయులను విస్మరించారని, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహనీయులను గుర్తించేలా వారి పేర్లు పెట్టి భావితరాలకు ఆదర్శంగా రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తోంది అన్నారు. ముఖ్యంగా మచిలీపట్నంలో నిర్మించిన మెడికల్ కాలేజీకి జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు గుర్తుండేలా వారి పేరును మెడికల్ కాలేజీకి పెట్టినందున రాష్ట్రప్రజల అందరి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్‌కు, ఎంపీ, వల్లభనేని బాలసౌరికి, మంత్రి కొల్లు రవీంద్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లాలోని ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు పత్రికా ముఖంగా నేతాజీ మిత్రమండలి ఆధ్వర్యంలో తెలియజేశారు.

# 5వ రోజు పల్లె పండుగ కార్యక్రమం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం నెలకుర్రు గొల్లపాలెం, తుమ్మల చెరువు, వాడపాలెం, కొత్త పల్లె తుమ్మల పాలెం గ్రామ పంచాయితీలలో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్య నారాయణ, క్లస్టర్ ఇంచార్జి వక్కపట్ల శ్రీనివాసరావు,చల్లా సీతారామయ్య, తూమాటి బసవసంకర రావు అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్ర మంలో భాగంగా 5 వ రోజు రోడ్ నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగింది.సదరు కార్యక్రమం రాష్ట్రంలో ఉన్న 13,324 గ్రామ పంచాయితీలలో నిర్వహించబడును. రూ.,4,500 కోట్ల నిధులతో 30 వేలకు పైగా పనులు చేపట్టేందుకు ప్రభుత్వ యం త్రాంగం సిద్ధమైంది ఇందులో సీసీ రోడ్స్, బీటీ రోడ్స్, ప్రభుత్వ భవనాలకు ప్రహరీ గోడ, సీసీ డ్రైనేజీలు, గోకులాలు మొదలగు పనులకు నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం రోడ్ల విషయంలో అలసత్వం వహించింది,కానీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన కొన్ని రోజుల వ్యవధి లోనే అన్ని గ్రామ పంచాయితీలలో ప్రజలకు అధికారం ఇచ్చి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించింది అని, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేసారు. సదరు కార్యక్రమునకు జడ్డు జగ్గయ్య, డొక్కా నిరంజనారావు,భవిరెడ్డి దానయ్య, తలారి నాగార్జున రావు, కంచర్లపల్లి సుబ్బారెడ్డి మెడిసెట్టి రాజా,కునపరెడ్డి యానదిరావు, కూనపరెడ్డి రజనీ, ఒడుగునగపోతురాజు, ఓడుగు నాంచరయ్య తదితరులు పాల్గొన్నారు.

# చట్టరీత్యా స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా నమోదు చేయాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టంను పటిష్టంగా అమలు చేయటం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జి.గీతాబాయి తెలిపారు. మచిలీపట్నంలోని సాయి జస్వికమెటర్నటీ హాస్పిటల్ లో స్కాన్ సెంటర్ కేంద్రమును పర్మిషన్ నిమిత్తము సందర్శించినారు. అలాగే రెన్యువల్ నిమిత్తం ఆంధ్ర హాస్పటల్ లోని స్కాన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా పిసిపిఎన్డిటి చట్టం పరిధిలో నమోదు చేయవలసినదిగా తెలియజేశారు. ఎవరైనా లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అవసరమైతే ఐఎంఏ గుర్తింపును కూడా రద్దు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా జిల్లాలో తక్కువ లింగ నిష్పత్తి గల ప్రాంతాలను గుర్తించి క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ప్రజలలో అవగాహన కల్పించటం జరుగుతుందని తెలియజేశారు. స్కానింగ్ కేంద్రాలకు సంబంధించిన అనుమతులన్నీ కచ్చితంగా ఉండాలని తెలియజేసినారు. స్కానింగ్ కేంద్రాల వారు తమ కేంద్రాలకు వచ్చిన గర్భవతులు యొక్క పూర్తి వివరాలను, అనుమతిని తీసుకొని మాత్రమే స్కానింగ్ నిర్వహించవలెనని తెలియజేసినారు. ప్రతి గర్భవతి యొక్క వివరాలను ఫారం -ఎఫ్ అప్లికేషను ద్వారా ఆన్లైన్ చేయవలెను అని తెలియజేశారు. ముఖ్యంగా గర్భవతులు, వారి సంబంధీకులు స్కానింగ్ కేంద్రాలకు వెళ్లి ఆడ, మగ అని తెలుసుకోరాదని తెలియజేశారు. లింగ నిర్ధారణ చేయుచున్న వారి సమాచారం తెలిపినచో వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచి ఆయా కేంద్రాలపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే కమిషనర్,



రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ప్రభుత్వం వారి ఆదేశానుసారం జిల్లాలో ఉన్న వైద్యశాల లు, నర్సింగ్ హోమ్స్, పాలి క్లినిక్స్, డెంటల్ క్లినిక్స్, లాబోరేటరీలు, ఫిజియోథెరపీ క్లినిక్స్, తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ వైద్య, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం -2002 పరిధిలో నమోదు చేయవలసినదిగా కోరారు. పై తెలిపిన సంస్థల వారందరూ తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్. ఏపీ. జి ఓ వి.ఇన్ లో ఆన్లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయవలసిందిగా కోరారు. అలా నమోదు చేయకుండా ఏర్పాటు చేసినటువంటి సంస్థలపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకుడు బి. రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# అన్ని భద్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో రహదారి ప్రమాదాలు నివారించడానికి అన్ని భద్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛ్చాంబర్లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించి ప్రమాదాలు, నివారణ తదితర అంశాలపై సమీక్షించారు.తొలుత జిల్లా రవాణా అధికారి జి.మనీషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత మూడు సంవత్సరాల్లో జరిగిన రహదారి ప్రమాదాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సంవత్సరం 569 ప్రమాదాలు జరగగా, అందులో 242 మంది చనిపోయారని, 541 మందికి గాయాలయ్యాయన్నారు. నెలకు సరాసరి 26 మంది చనిపోయాన్నారు. ఆగస్టు నెలలో 69 ప్రమాదాలు జరగగా అందులో 32 మంది చనిపోయారని, 55 మంది గాయాలపాలయ్యారన్నారు. సెప్టెంబరు మాసంలో 53 ప్రమాదాలు సంభవించగా 23 మంది చనిపోయారని, 46 మందికి గాయాలయ్యాయన్నారు. ఈ సంవత్సరం జనవరిలో అత్యధికంగా 83 ప్రమాదాలు జరగగా, సెప్టెంబర్‌లో తక్కువగా 53 ప్రమాదాలు జరిగాయన్నారు. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ప్రమాదాలు పరిశీలించి 61 బ్లాక్ స్పాట్లు గుర్తించడం జరిగిందన్నారు. అందులో అత్యధికంగా ఎన్ హెచ్ 65 మచిలీపట్నం-ఆటోనగర్ విజయవాడ జాతీయ రహదారిలో 30 బ్లాక్ స్పాట్లు ఉన్నాయన్నారు. అలాగే ఎన్‌హెచ్16 గూడవల్లి-బొమ్మలూరు జాతీయ రహదారిలో 20 బ్లాక్ స్పాట్లు ఉన్నాయన్నారు. ప్రధానంగా పెనమలూరులో 11 బ్లాక్ స్పాట్లు ఉన్నాయని కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అత్యధికంగా 129 ప్రమాదాలు జరిగాయని, సెప్టెంబర్ మాసంలో 15 ప్రమాదాలు జరిగాయన్నారు. ఆ సమయంలోనే ఎందుకు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ ప్రశ్నించారు. పెనమలూరు ఎంవిఐ టీవీఎన్ సుబ్బారావు మాట్లాడుతూ ఆ సమయంలో రాకపోకలు చాలా రద్దీగా ఉంటుందని పెనమలూరు, కానూరులో అండర్ పాస్ గాని, సిగ్నల్ సిస్టం గాని లేదని, అందువలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అయితే చనిపోవడం జరగలేదని గాయాలు అవుతున్నాయని కలెక్టర్కు వివరించారు. అక్కడ వున్న కళాశాల వద్ద ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రమాదాలు నివారించేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారి ప్రాజెక్టు, పోలీసు, రవాణా శాఖల ప్రతినిధి బృందంతో ఒక కమిటీ ఏర్పాటు చేసి వారు ఉమ్మడిగా రహదారి వెంబడి పర్యటించి డివైడర్లను ఎక్కడెక్కడ చిన్న చిన్న గండ్లు కొట్టారో గుర్తించి వాటిని మూసివేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని రహదారుల్లో వర్షపు నీరు నిల్వ ఉండి ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా అక్కడ ఇనుప కమ్మీలతో గ్రిల్స్ వేసి క్రింద నీరు పోయేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఆ జాబితాను వచ్చే సమావేశానికి తీసుకుని రావాలన్నారు. జిల్లాలో 75 హిట్ రన్ను కేసులు నమోదయ్యాయని అందులో 9 కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పటికే జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ముంబై వారికి చెల్లింపు నిమిత్తం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అలాగే మరో 10 కేసుల సంబంధించిన ప్రతిపాదనలు శుక్రవారం పంపడం జరుగుతుందన్నారు. మరో 17 కేసులు సిద్ధమయ్యాయన్నారు. గన్నవరం విమానాశ్రయం వద్ద రహదారిలో విద్యుత్ దీపాలు వెలగడం లేదని ఆ మార్గంలో ప్రముఖులు ప్రయాణిస్తున్నందున వెంటనే దీపాలు వెలిగేలా చూడాలన్నారు. రహదారి మార్గంలో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రార్ధన మందిరాలు వచ్చే చోట సూచిక బోర్డులు ఏర్పాటుకు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జాతీయ రహదారిలో గ్రామాలు ఉన్నచోట ప్రజలు దాటుతూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని అక్కడ ముళ్లపొదలను తొలగించడంతో పాటు క్రాసింగ్ వద్ద డివైడర్ను బ్లాక్ చేయాలన్నారు.ఈ సమావేశంలో ఏ ఆర్ ఎస్పీ ఎస్ వి డి ప్రసాద్,జాతీయ రహదారి పీడీ శ్రీధర్ రెడ్డి, డి పి టి ఓ శ్రీవాణి, డీఎస్ఓ పార్వతి, ఆర్ అండ్ బి ఈ లోకేష్,మచిలీపట్నం ఉయ్యూరు గుడివాడ తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, భవానీ ప్రసాద్,డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రావణ కుమార్, ఎంవిఐ లు టివిఎన్ సుబ్బారావు, సిద్ధిఖ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకుల ఏర్పాట్ల పరిశీలన





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం ఎంజీ రోడ్డులో పర్యటించి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకుల ఏర్పాట్లను పరిశీలించారు. అక్టోబర్ 21, 2024న జరిగే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు అవసరమైన పార్కింగ్, గ్రౌండ్ అరేంజ్మెంట్స్, పెరేడ్ మార్కింగ్ ట్రాక్స్, తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకునేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేడుకలు పారిశుద్ధ్య నిర్వహణ పక్కకు జరగాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డి చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, టి శ్రీనివాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, ఇంజనీరింగ్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం

### భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన రాష్ట్ర డీజీపీ





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని ది.21.10.2024 తేదిన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగబోతున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్.ద్వారకాతిరుమల రావు, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇతర అధికారులతో కలిసి ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కు వస్తారు కనుక స్టేడియంలో కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని స్టేడియం పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం పోలీస్ పరేడ్ ను పర్యవేక్షించి తగు సూచనలును జారీచేశారు. ఈ కార్యక్రమంలో లా & ఆర్డర్ ఐ.జి. శ్రీకాంత్, డి.ఐ.జి.లు రాజకుమారి, అమ్మిరెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలిగే ప్రాంతాల్లో

## మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దు

**ఎక్సైజ్ అధికారులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రజలకు అసౌకర్యం కలిగే ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకుండా చూడాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, దేవాలయాలు, ప్రార్ధన మందిరాలకు దూరంగా, ప్రజల నివాస ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేసేలా శ్రద్ధ వహించాలని సూచించారు. మద్యం దుకాణాల ఏర్పాటు విషయంలో ప్రజల అభ్యంతరాలు తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు.

## లోకేష్‌కు ఎస్‌వీఎల్ విద్యార్థులు సాయం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన నక్కవానిదారి గ్రామానికి చెందిన, ఎస్.వి.ఎల్ క్రాంతి డిగ్రీ కాలేజ్ లో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి పచ్చ లోకేష్‌కు ఎస్.వి.ఎల్ క్రాంతి డిగ్రీ కళాశాలకు చెందిన డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు తమ వంతు సాయంగా నిత్యవసర సరుకులు, కూరగాయలను అందించారు. సేవ భవంతో ముందుకు వచ్చిన విద్యార్థినులను ఎస్.వి.ఎల్ క్రాంతి విద్యాసంస్థల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బాబు రాజేంద్ర ప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

## పమిడిముక్కలలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**పామర్రు అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలంలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు స్థానిక ఏఈ తెలిపారు. మండలంలోని వివిధ సబ్ స్టేషన్ ల మరమ్మతులు, విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపట్టిన కారణంగా ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## గ్రామ స్వరాజ్యమే తెలుగుదేశం లక్ష్యం

**తుమ్మల చౌదరి బాబు**

**రూ. 8 లక్షలతో సిసి రోడ్డు శంకుస్థాపన**



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ప్రతి మట్టి రోడ్డును సిమెంట్ రోడ్డు చేసే దిశగా తెలుగు దేశం పార్టీ పయనిస్తుందని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి పేర్కొన్నారు. మండల పరిధిలోని వేములపల్లి గ్రామంలో 150 మీటర్లు రూ.8 లక్షల నిధులతో సిసి రోడ్డుకు చౌదరిబాబు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యము స్థాపించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పల్లె సీమల అభివృద్ధి పట్టణాలకు పట్టుకొమ్మలనే నినాదంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుకు సాగుతున్నారన్నారు. ఈ రోడ్డును అత్యంత నాణ్యత ప్రమాణాలతో నిర్మిస్తామని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి సురేష్, ఉపసర్పంచ్ కొడాలి రాంబాబు, పాటిబండ్ల నరేష్, గ్రామ పెద్దలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దింటకుర్తిను సత్కరించిన ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ తల్లి 35 వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ వాస్తవ్యులు దింటకుర్తి నాగ శ్రీనివాస రావును (వాసు) కనక దుర్గమ్మ సేవకులు ఎస్. ఎస్.ఆర్. ఆంజనేయులు కనక దుర్గమ్మ దేవాలయం తరుపున ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. చీరె,సారె, అమ్మవారి పసుపు, కుంకుమ, గాజులు బహూకరించారు. ఆయన వ్యాపారంలో అద్భుతంగా రాణించాలని ఎస్.ఎస్.ఆర్. ఆకాంక్షించారు.

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ**



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చల్లపల్లి లోని పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులకు ఫారం 18 ను అందజేశారు. నవంబర్ 6 తొ నమోదు గడువు ముగియనుండటంతో త్వరితగతిన నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు నబీ ఘోరీ, పార్టీ తెలుగు యువత సభ్యులు ఆరేపల్లి అశోక్, మేడికొండ రవి బాబు,మావులూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గరికపాడు బ్రిడ్జి వద్ద ఘోర ప్రమాదం

**లారీ ఢీ ద్విచక్ర వాహనదారుడు మృతి.**



**జగ్గయ్యపేట,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** మండలంలో గరికపాడు గ్రామంలో జాతీయ రహదారి 65 వద్ద గురువారం రాత్రి లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు కోదాడ చెందిన వ్యక్తిగా గుర్తించారు.ప్రమాదంలో బ్రెయిన్ తల నుండి బయట పడటం వల్లే మృత్యు ఒడిలోకి చేరాడు అనే సమాచారం. గత నెలలో వచ్చిన వరదల కారణంగా జాతీయ రహదారి మీద బ్రిడ్జి దెబ్బతిన్న కారణంగా వాహనాలు ఒకవైపు ప్రయాణం చేయడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. దెబ్బతిన్న బ్రిడ్జి మీదుగా వాహనాల రాకపోకల నిలిపివేసి మరమ్మత్తులు చేయకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని ప్రజలు నుండి వినిపిస్తున్నాయి. వాహనాలు ఒకవైపు ప్రయాణించడంతో ఏదో ఒక ఘటనలు జరుగుతూనే ఉన్నాయని, ప్రాణాలు కూడా పోతున్నాయంటున్న క్షతగాత్రుల బంధువులు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణంను అధికారులు వెంటనే చేపట్టి, ప్రమాదాలు భారీన పడకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజలపై భారాన్ని వేయడం విరమించుకోవాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యుత్తు ట్రూఅప్, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మచిలీపట్నం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ విద్యుత్ విద్యుత్తు ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు అనే పేరుతో ప్రజలపై వేస్తున్న భారాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ కోనేరు సెంటర్లో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వై.నరసింహ రావు మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర సరుకుల, ధరలు, కూరగాయలు, ధరలు అనేక రెట్లు పెరిగి ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ తరుణంలో, ఎప్పుడో వాడిన కరెంటుకు, రేట్లు పెరిగినయాని ఇప్పుడు చెల్లించమని అడగటం దుర్మార్గమని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే విద్యుత్ ఛార్జీలు రద్దు చేస్తామని హామీ ఇచ్చి 100 రోజులు పూర్తికాకముందే ఈరోజు ప్రజలపై ఎనిమిది వేల కోట్లు భారాలు వేయటం కూటమి ప్రభుత్వం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని వారోత్సవాలు చేస్తూ ప్రజలపై రకంగా భారాల వేయటం సరైనది కాదని, ప్రజలపై వేసే విద్యుత్తు ద్వారా వెంటనే రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై మరింత భారాలు వేయటం తగదని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ వరదల వల్ల రైతాంగం నష్టపోయి అనేక ఇబ్బందులు పడుతున్న ఈ తరుణంలో, విద్యుత్ట్రూ అప్ చార్జీలతో ప్రజలపై మరిన్ని భారాలు వేయటం దుర్మార్గమని, ఇప్పటికే వేలకోట్ల రూపాయలు భారం వేసిందని ఈ ప్రభుత్వం ఆ భారాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు కె.వి. గోపాలరావు, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, పార్టీ సీనియర్ నాయకులు, సభ్యులు కొడాలి శర్మ, టి చంద్రపాల్, సిహెచ్ జయ రావు, ఎండి యూనస్, కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ.బెనర్జీ,ఎల్ఐసి రిటైర్డ్ యూనియన్ కోశాధికారి ఈ నాగయ్య, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )నగర కార్యదర్శి కొడాలి సుజాత, డి. సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పెద్దగూడెంలో అగ్నిప్రమాదం

**- గేదెల చావిడి దగ్ధం.. 3 గేదెలకు తీవ్ర గాయాలు..**

**- 5ఎకరాల వరిగడ్డి వాము దగ్ధం - రూ. 3 లక్షలు ఆస్తినష్టం**



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల పెద్దగూడెంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఒక గేదెల చావిడి దగ్ధం కాగా, 3 గేదెలకు తీవ్ర గాయాలుకాగా 5ఎకరాల వరిగడ్డి వాము దగ్ధమైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. అగ్నిమాపక అధికారులు, బాధితులు అందించిన వివరాలు మేరకు ఘంటసాల పెద్దగూడెంకు చెందిన కొడాలి భాస్కరరావుకు గేదెల చావిడి వద్ద ఉలవల దాలి వలన జరిగిన అగ్నిప్రమాదంలో చావిడి పూర్తిగా దగ్ధం కాగా చావిడిలో ఉన్న మూడు గేదెలు తీవ్రగాయాలు అవడంతో పాటు 5 ఎకరాల గడ్డివాము కాలిపోయింది. అయితే అగ్నిప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి మంటలను అదుపు చేయడంతో పాటు చావిడిలో నిద్రిస్తున్న భాస్కరరావును బయటకు రక్షించడమే కాక మొవ్వ ఫైర్ స్టేషన్ కు అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న మొవ్వ ఫైర్ సిబ్బంది ఇంచార్జి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లీడింగ్ ఫైర్ మాన్ టి.నాగ ప్రసాద్, హోంగార్డు జి.నాగరాజు స్థానిక యువకులు సహకారంతో మంటలను అదుపు చేశారు. సకాలంలో మంటలు అదుపు చేయడంతో చావిడి చుట్టుపక్కల ఉన్న తాటాకు ఇళ్లకు మంటలు అంటుకోకుండా కాపాడారు. అగ్నిప్రమాదంలో తీవ్ర గాయాలైన 3 గేదెలను ఘంటసాల పశువైద్య శాలలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు 3 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

## అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్న వ్యక్తి అరెస్ట్

కంచికచర్ల అక్టోబర్ 18 మేజర్ న్యూస్ : శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో కీసర గ్రామంలో అక్రమంగా మద్యం బాటిల్స్ అమ్ముతున్న వ్యక్తిని కంచికచర్ల ఎస్ఐ అరెస్ట్ చేశారు పోలీసు వారు తెలిపిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన కలతోటి లిల్లీ బాబు అను వ్యక్తి అక్రమ మద్యం అమ్ముతుండగా పట్టుకొని అతని వద్ద 45 బాటిల్స్ సీజ్ చేసి ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రజలపై అధిక భారం మోపొద్దు

**విద్యుత్ అధికారులకు వినతి సమర్పించిన సీపీఎం నాయకులు**



వత్సవాయి,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులకు సిపిఎం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యుడు బి రాము మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం 2022-23 సంవత్సరంలో వాడుకున్న విద్యుత్ కి ఇప్పుడు అదనంగా బిల్లులు కట్టాలని ట్రూఅప్ పేరుతో ప్రజలపై అధిక భారం మోపొద్దని 8114 కోట్ల రూపాయలను వసూలు చేయాలని ప్రభుత్వ నిర్ణయించిందని ప్రతిపక్షంలో ఉండగా రూపాయి కూడా పెంచమని చెప్పి ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందని ఇది సరైన పద్ధతి కాదని గత ఎన్నికల్లో విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చారని కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచడం సరైన పద్ధతి కాదని ఇచ్చిన హామీని అమలుపరచాలని పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించి పేద, మధ్యతరగతి, పరిశ్రమల ప్రజలందరికీ కూడా మోయలేని విద్యుత్ భారాన్ని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కే.కొండయ్య నాయకులు గంగుల వెంకటేశ్వర్లు, కొరపాటి వెంకటేశ్వర్లు, భూతపల్లి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రధాన కూడలిలో వాహనాలు తనిఖీ




**జగ్గయ్యపేట,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బందితో కలిసి విధులు నిర్వహించడం జరిగింది. జగ్గయ్యపేట సిఐ జానకిరామ్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రధాన కూడలిలో వాహనాల తనిఖీ నిర్వహించడంతో పాటు సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలకు ఛలానాలను విధించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలను అన్నింటిని కలిగి ఉండాలని,అనుమతి లేని సైలెన్సర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని,ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా పాటించాలని అలా లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను ఆయన హెచ్చరించారు.

# చిరు వ్యాపారులను ఆదుకోవాలని ఈఓకి వినతి



పెనుగంచిప్రోలు, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం డిప్యూటీ కమిషనర్, సహాయ కార్య నిర్వహణాధికారి బి.హెచ్.వి.ఎస్.ఎన్.కిరణ్ కుమార్ కి చిరు వ్యాపారస్తులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద, హక్కుదారులు అయిన చిరు వ్యాపారస్తులు ఈనెలలో కురిసిన భారీ వర్షాలు, వరదలవల్ల వ్యాపారాలు దెబ్బతిన్నాయి. రహదారులు, మార్గాలు లేకపోవడం వలన భక్తులు దర్శనానికి రాకపోవడంచే వ్యాపారాలకు తీవ్ర నష్టం కలిగింది. అందువలన వేలంపాటలకు గడువు ఆరు నెలలు పొడిగించవలసిందిగా కోరటం గురించి వినతి పత్రం అందజేశారు. కొంత మంది వ్యాపార సామాగ్రి వరదకు కొట్టుకొని రెండు షెడ్లు నామరూపాలు లేకుండా పోవడం జరిగింది. భారీ వర్షాల వలన, రహదారి మార్గాలకు గండిపడుటవలన శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చు భక్తులకు తీవ్ర ఇబ్బందులు వచ్చినందున నేటికీ కొన్ని రహదారులు మరమ్మత్తులు పూర్తి కానందున భక్తులు యొక్క రాకపోకలు ఇబ్బందిగా ఉన్నవని వ్యాపారాలు సరిగ్గా జరగనందున వేలంపాట దారులు అయిన మా చిరు వ్యాపారులకు చాలా నష్టము జరిగింది.గతంలో 2017-18 సంవత్సరంలో మున్నేరు లో జరిగిన అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన పాటదారులకు 10.000 నష్టపరిహారం, 2020-21. సంవత్సరంలో వచ్చిన కరోనా కారణంగా సంవత్సరం కాలం పాటు పాట పరిమిత కాలము పొడిగింపు,అలాగే ఈ ఏడాది జనవరిలో అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన 20 షాపులకు ఒక్కొక్కటి షాప్ కు 10.000 చొప్పున అందజేశారు. దీనితో పాటు సంవత్సరం పాట కాలపరిమితిని ఉచితముగా అద్దెలు లేకుండా పెంచియున్నారు. తమరు మా యందు దయవుంచి ఈ విషయాన్ని పరిష్కరించి చిరు వ్యాపారుదారులకు నష్టం కలుగకుండా వేలంపాటల గడువును 6 నెలలు వరకు పొడిగించి వ్యాపారులకు తగు న్యాయం చేయగలరని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో గుర్రాల వెంకటేశ్వరరావు, చేని రాంబాబు, ముదరకోల కుటుంబరావు మధుర కోల చంద్రమౌళి, శ్రీను,చేని కుమారి,గుర్రాల ధనమ్మ,ముదురు కోల కమలమ్మ,కొమరగిరి లక్ష్మి, బేరోతుల పుష్పమ్మ, పొన్ను హైమావతి, ఉపేంద్ర, బొడ్డు రమ,బొడ్డు రవి,ఎద్ల గంగరాజు,ధార రాజు, నెమలి ఏసోబు,నెమలి శ్రీకాంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పల్లె పండుగతో ప్రగతి పరుగులు ఊరూరా..

## వేడుకగా పల్లె పండుగ గ్రామాలను అభివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ

### ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు అక్టోబర్ 18 మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగ కార్యక్రమం గ్రామగ్రామాన వేడుకగా జరుగుతోంది. పామర్రు మండలంలోని బల్లిపర్రు గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద



మంజూరైన నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు కూటమిప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించిందన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 23కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కో మండలానికి ఐదుకోట్ల మేర నిధులు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు

నందిగామ, అక్టోబర్ 18, మేజర్ న్యూస్: ఏసీపీ రవి కిరణ్ ఆదేశాల మేరకు నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు ఆధ్వర్యంలో లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, అందుకు చట్టపరంగా జరిమానా ఉంటుందని పట్టణ ఎస్సై నరేష్ హెచ్చరించారు. నందిగామ మెయిన్ రోడ్డులో లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టు బడ్డ యువకులకు శుక్రవారం కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, ప్రమాదాలు జరిగినప్పుడు చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం నేరమని, వాటికి యువత దూరంగా ఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్




కోడూరు, మేజర్ న్యూస్ : కోడూరు ఎస్ఐ వారి సిబ్బందితో శుక్రవారం సాయంత్రం ఎస్ఐకి రాబడిన సమాచారం ప్రకారం కోడూరు గంగానమ్మ వంతెన సెంటర్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి బైక్ మీద మద్యం బాటిల్స్ ను అక్రమంగా తరలిస్తుండగా, ఎస్ఐ అతనిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి 9 మద్యం బాటిళ్లు, పల్సర్ బండి నీ స్వాధీనం చేసుకుని అతని మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ సందర్భంగా కోడూరు ఎస్ఐ కె.చాణక్య మాట్లాడుతూ కోడూరు మండల పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుపడమైనది. మండల పరిధిలో ఏటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే ఎస్ఐ కె.చాణక్య 9440796468 స్టేషన్ ల్యాండ్ లైన్ నెంబర్ 08671276333 నెంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరడమైనది.



## నిరుపేదల మధ్య దుతుశ్రీ జన్మదిన వేడుకలు

పెడన, మేజర్ న్యూస్ : చాలామంది తమ జన్మదిన వేడుకలను అట్టహాసంగా చేసుకుంటూ ఉంటారు కానీ ఒక యువతి ఈ ఎన్ టి డాక్టర్ అయిన ఎం.ఎన్.వి సత్యనారాయణ సతీమణి బిందు దంపతుల కుమార్తె జన్మదిన వేడుకలు తమ ఫౌండేషన్ అయిన సుఖీభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల మధ్య జరుపుకోవాలని చాలా గొప్ప విషయమని అద్దంకి నాగ శంకర్ తెలిపారు. ఈ మేరకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద వర్గ మహిళల మధ్య జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ ప్రముఖ వైద్యులైన సత్యనారాయణ కుమార్తె దుతూశ్రీ నిరుపేదల సమక్షం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని చెబుతూ పుట్టినరోజు పండుగను హంగులు ఆర్భాటాలకు పరిమితం చేయకుండా ఇలా నిరుపేదల సమక్షంలో జరుపుకోవడం పేదవానికి ఒక పూట భోజనం పెట్టడం చాలా సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. ఇంక ముందు కూడా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు పోతామని నాగ శంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పల్లె పండుగ సంబరాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం



వత్సవాయి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెంటేలవారి గూడెం దబ్బాకుపల్లి గ్రామాలల్లో పల్లె పండుగ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం పలు సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి, ఎన్ రాంబాబు గ్రామపంచాయతీ కార్యదర్శి బి సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ పెంటేల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కమతం జయరాజ్, గ్రామ సర్పంచ్ వడ్డే పరమయ్య, వార్డ్ నెంబర్ బాలు నాగేశ్వరావు, బాలు వీర బ్రహ్మం, పెంటేల నరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మునగ, కరివేపాకులలో ఎన్నో పోషకాలు



కంచికచర్ల అక్టోబర్ 18 మేజర్ న్యూస్ : అనేక రకాల పోషకాలు పుష్కలంగా ఉండే కరివేపాకు మునగ ఆకు పొడర్ తప్పనిసరిగాగర్భిణీస్త్రీలు, బాలింతలు వాడాలని మండల ఐ సి డి ఎస్ సూపర్వైజర్ తారాబి తెలిపారు. జిల్లాప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశం సారం గర్భిణీ స్త్రీలకు ప్రతి మూడో శుక్రవారం పోషకాలపై కంచికచర్ల 12 వ వా అంగన్వాడి సెంటర్లో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తారాబి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాలు పుష్కలంగా దొరికే మునగ ఆకు, కరివేపాకు పొడర్ పై వారికి అవగాహన కల్పించడం జరిగినది. తప్పనిసరిగా మునగ కరివేపాకు చెట్లను తమ పెరట్లో నాటుకోని వాటిని సంరక్షించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు,బాలింతలతోపాటు అంగన్వాడి వర్కర్,టి వాణి హెల్పర్,బి జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

# పశుసంవర్ధక సేవలలో ఉద్యోగులు కీలకం



## సమర్థవంతమైన సేవలు ద్వారా పశుసంపదను బలోపేతం చేస్తాం

## ఎన్జీవో నేత ఎ.విద్యాసాగర్

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** సమర్థవంతమైన సేవలు అందించి పశు సంపదను మరంత బలోపేతం చేయడం లో భాగస్వామ్యలమవుతామని ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఎన్జీవో నేత విద్యాసాగర్ పశుసంవర్ధక శాఖ నూతన డైరెక్టర్ దామోదర్ నాయుడును కోరారు. పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దామోదర్ నాయుడు డిపార్ట్మెంట్లో చాలా సీనియర్ ఆఫీసర్ అని, డిపార్ట్మెంట్ మీద ఉద్యోగుల సమస్యల మీద స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి అని అటువంటి అధికారి నూతన డైరెక్టర్గా పదవి బాధ్యతలు స్వీకరించటం శాఖ ఉద్యోగులందరికీ కూడా మంచి జరిగే విషయమని ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ పురుషోత్తమ నాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖ నూతన డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దామోదర నాయుడును శుక్రవారం ఆయన కార్యాలయంలో ఎన్జీవో నేతలు మర్యాదపూర్వకంగా కలిసిన అభినందించారు. పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. పశు సంవర్ధక శాఖ అభివృద్ధికి ఉద్యోగులంతా సహకరించాలని దామోదర్ నాయుడు కోరారు. ఎన్జీవో నాయకుడు ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి అలాగే డిపార్ట్మెంట్ కు సంబంధించి ఎంతో అవగాహన కలిగిన దామోదర్ నాయుడు ఆధ్వర్యంలో ఉద్యోగులకు సంబంధించిన సర్వీస్ మేటర్సు ప్రమోషన్ వివిధ విషయాల మీద పూర్తి న్యాయం జరుగుతున్న ఆశ భవాని వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమర్ధవంతమైన సేవలు అందించి పశు సంపదను బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి శాఖాపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. దామోదర నాయుడును కలిసినవారిలో ఎన్జీవో నాయకుల రంగారావు, డివి రమణ, కృష్ణారెడ్డి, మజా నాయకురాలు రాజ్యలక్ష్మి వెటర్నరీ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు సేవ నాయక్, రామకృష్ణ, విశాఖపట్నం ఎన్జీవో కార్యదర్శి రవి శంకర్, వెటర్నరీ నాయకులు మదీనా, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# డ్రైన్ల నిర్మాణ సమయంలో తాత్కాలిక మార్గాన్ని కల్పించండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** డ్రెయిన్ల నిర్మాణ లేదా మరమ్మత్తుల సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తాత్కాలిక మార్గాన్ని కల్పించాలని వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ఈఎస్ఐ హాస్పిటల్, గుణదలలో పర్యటించి, అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈఎస్ఐ హాస్పిటల్ కి వెళ్ళుటకు తాత్కాలికదారిని ఏర్పాటు చేసి, త్వరతి గతిన పనులు పూర్తి చేయమని ఆదేశాలిచ్చారు. అలాగే విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రధాన ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు వారికి తాత్కాలికంగా దారిని ఉపయోగించేటట్టు చర్యలు తీసుకుని డ్రైన్ల పనులు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్రైన్ నిర్మాణం, మరమ్మతుల వల్ల ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండాలని, ప్రజలు వినియోగించే మార్గానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండాలని అన్నారు. ఈ పర్యటనలో సుపరిండెంటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ సామ్రాజ్యం, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సులో భాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ మీద అవగాహన కలిగించడమే ప్రధానోద్దేశంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణం మిన్న హెల్మెట్ ధరించండి... కుటుంబాన్ని కాపాడుకోండి అనే నినాదాన్ని, రోడ్డు పై పాటించాల్సిన నియమాలు వివరించి, పిల్లలందరు పెద్దలందరికి, తల్లిదండ్రులకు, వాహనాలు వేగంగా నడిపేవారికి, బంధువులకు సమాజంలో ప్రతి ఒక్కరికి హెల్మెట్ ప్రాధాన్యాన్ని విద్యార్థులు వివరించి చెప్పాలని తెలియజేశారు.

అవేర్నెస్ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యమ్.శశాంక్, రోడ్ సేఫ్టీ ఇన్ స్పె క్టర్ యస్.కె త్రిమూర్తులు, హ్యూమన్ రైట్ సిటి ప్రెసిడెంట్ డా. యమ్.డి అక్బరు, డా.యస్.తేజసాయి కిరణ్, కె.వియస్ సుధాకర్ తదితరులు మాట్లా డుతూ రోడ్డు ప్రమాదాలు జరగడం వలన కలిగే నష్టాలు, స్పీడ్ లెవల్స్ పాటిం చకుండా ఉండడం వలనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, మొబైల్స్ వాడుతూ వాహనాలు నడపడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించపోవడం వలన జ రుగుతున్నాయని వివరించి, ప్రతి ఒక్కరు రోడ్డుపై వెళ్ళేటప్పుడు నియమాలు పాటిస్తే మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవచ్చు. అని విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం. యం మురళి కృష్ణ, ఆర్.ఐ.జె.రాజేష్ బాబు, అకడమిక్ డీన్ కె. రాము పాల్గొని విద్యార్థులకు రోడ్ సేఫీ గురించి వివరించారు.

## అవనిగడ్డ నుండి ద్వారకా తిరుమలకు ఆర్టీసీ బస్సు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఏపీఎస్ ఆర్టీసీ అవనిగడ్డ డిపో నుండి చిన్న తిరుపతిగా ప్రసిద్ధ చెందిన ద్వారకా తిరుమలలో కొలువైయున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి డైలీ ఎక్స్ప్రెస్ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ హనుమంతరావు శుక్రవారం తెలిపారు. ఈ బస్సు అవనిగడ్డలో ఉ.05.30 గంటలకు బయలుదేరి, పామర్రు, గుడివాడ, హను మాన్ జంక్షన్, ఏలూరు మీదుగా ద్వారకాతిరుమల కు గం.09.10 ని.లకు చేరి, మరల 10.30 గం.లకు ద్వారకా తిరుమలలో బయలుదేరి హనుమా న్ జంక్షన్, గుడివాడ మీదగా అవనిగడ్డ చేకూరుతుందన్నారు. ప్రస్తుతం అవ నిగడ్డ డిపో నుండి కరకట్టు మీదుగా నడపబడుతున్న భద్రాచలం ఎక్స్ప్రెస్ బస్సును కూచిపూడి,పామర్రు, ఉయ్యూరు కంకిపాడు మీదుగా నడపబడు తుందని. రూట్ మార్పు ప్రయాణికులు గమనించాలని,అవనిగడ్డ డిపో నుం డి ప్రతి శనివారం ప్రసిద్ధ వెంకటేశ్వర క్షేత్రమైన వాడపల్లికి ఎక్స్ప్రెస్ సర్వీస్ స్పెషల్గా నడపబడుచున్నది. ఈ బస్సు శనివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు బయలుదేరును.కావున ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరుతూ మరిన్ని వివరాలకు 9959225466, 7382 899427 నెంబర్లకు ఫోన్ చేస్తే తెలుసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

### సీజన్ టికెట్ ప్రయాణికులకు

ఏపీఎస్ ఆర్టీసీ ప్రయాణికులు, సీజన్ పాస్ కలిగిన వారికి శుభవార్త పల్లె వెలుగు సీజన్ టికెట్ తీసుకున్న ప్రయాణికులు ఆల్ట్రా పల్లెవెలుగులో ప్రయాణం చేయదలుచుకుంటే పది రూపాయలు చెల్లించి కాంబినేషన్ టికెట్ తీసుకొని ప్రయాణించవచ్చని.అదేవిధంగా ఆల్ట్రా పల్లెవెలుగు సీజన్ టికెట్ తీసుకున్న ప్రయాణికులు ఎక్స్ప్రెస్ బస్సులలో ప్రయాణం చేయదలుచుకుంటే రూ.10లు కాంబినేషన్ టికెట్ తీసుకొని ఏ ఎక్స్ప్రెస్ బస్సులో ప్రయాణించవచ్చని. ఏ డిపో మేనేజర్ కే.హనుమంతరావు తెలిపారు.ఈ విధానము 21.10.24 నుండి అమలు చేయబడుతుందని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## డ్రోన్ షో ఏర్పాట్ల పరిశీలన



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అక్టోబర్ 22, 2024 సాయంత్రం పున్నమి ఘాట్, బబ్బురి గ్రౌండ్స్ లో 5000 డ్రోన్లతో జరిగే డ్రోన్ షో ఏర్పాట్లను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఇంచార్జ్ నిధి మీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర, సబ్ కలెక్టర్ కే చైతన్య శుక్రవారం ఉదయం పరిశీలించారు. డ్రోన్ షోకు అవసరమయ్యే ఏర్పాట్లను మ్యాప్ ద్వారా హాజరయ్యే ప్రముఖులకు, ప్రజలకు కనులకు పండగ చేసే డ్రోన్ షోకు, పటిష్టమైన ఏర్పాట్లు చేసేటట్టు చర్చించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే బేగ్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ యస్ ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999